# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



**విలేకర్లు కావలెను**

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 14 నవంబర్ 2024

Digital Edition


## కలెక్టర్ పై దాడిని కేసీఆర్ సమర్థిస్తరా?



ప్రజా గొంతుక డెస్క్ వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అధికారులపై దాడి చేయిస్తే వెనక్కి తగ్గుతాం అనుకుంటున్నారా?, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు తలకిందులుగా తపస్సు చేసినా ఈ ప్రభుత్వాన్ని అస్థిరపరచలేరన్నారు. అభివృద్ధే తమ లక్ష్యం అని చెప్పారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సచివాలయంలో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉద్యమ సమయంలో ప్రజలను రెచ్చగొట్టి ప్రాణాలు కోల్పోయేలా చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు వారి స్వార్థం కోసం అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్ పై బీఆర్ఎస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయని భట్టి ఫైర్ అయ్యారు. అమాయక గిరిజనులను రెచ్చగొట్టి దాడికి ఉసిగొల్పారని దుయ్యబట్టారు. ఇది బాధ్యత కలిగిన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, తాము ప్రతిపక్షం ఉండగా ఇలా వ్యవహరించలేదన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్ కు ఇష్టం లేదా అని నిలదీశారు. కలెక్టర్ పై దాడిని కేసీఆర్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. దాడులు సమస్యలకు పరిష్కారం కాదని ఏదైనా అభ్యంతరం ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ఉందన్నారు.

## చంద్రబాబు సహకరిస్తే కొత్త ప్రధాని



ప్రజా గొంతుక డెస్క్ ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు సహకరిస్తే ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నుంచి ప్రధాని వచ్చే అవకాశం ఉందని సీఎం రేవంత్ అన్నారు. ఢిల్లీలో మీడియాతో జరిగిన చిట్ చాట్లో పలు అంశాలను షేర్ చేసుకున్నారు. రాపిడ్ క్వశ్చన్స్కి అదే స్థాయిలో రేవంత్ సమాధానాలిచ్చారు. థింక్ గ్లోబల్.. వర్క్ లోకల్ అనే మాదిరిగా అధికారుల పనితీరు ఉండాలి.. అంతేకానీ ప్రతి దానికి సీఎం దగ్గరకు ఫైల్ తీసుకువచ్చే విధానం ఉండొదన్నారు. ఇక.. పవర్ షేరింగ్.. ప్రాపిట్ షేరింగ్ గురించి ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ యూనిట్లు తెలంగాణ కాంగ్రెస్ నుంచి నేర్చుకోవాలని, కులగణన తెలంగాణ కాంగ్రెస్ నుంచి నేషనల్ కాంగ్రెస్ యూనిట్ తెలుసుకోవాలన్నారు. రాష్ట్రాలు విభజించాల్సిన అవసరం లేదని, చేయాలనుకుంటే ఉత్తరప్రదేశ్ను మూడుగా స్టేట్స్‌గా చేయొచ్చన్నారు.. అక్కడ 80 ఎంపీ సీట్లున్నాయి. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అవుతుందని వ్యాఖ్యానించారు. "ఇక.. చిన్న, చిన్న అంశాలకే ఉదాహరణకు మరమ్మతులకు సంబంధించి ?20 వేల ఫైల్ నా దగ్గరకు వస్తోంది. ప్రభుత్వ వ్యవస్థలో ఇది మారాలి.. థింక్ గ్లోబల్.. వద లోకల్.. దాని ప్రకారం గ్లోకల్ కావాలి. అమితాబ్ బచ్చన్, షారూఖ్ ఖాన్, విరాట్ కోహ్లి.. దీపికా పదుకొణెను చూడ్డానికి ప్రజలు వస్తారు. కానీ, వారి చూసి ఓట్లు వేయరు.. ఓట్లు వేసే వారు వేరే ఉంటారు"అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.మా రాజకీయ వ్యవస్థ గురించి చెబుతున్నా. తొలుత రాజీవ్ గాంధీ ప్రోత్సాహంతో ఎన్.జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి చొరవ చూపారు. చంద్రబాబు హైటెక్ సిటీని.. ఐటీ కంపెనీలను అభివృద్ధి చేశారు. రాజశేఖర్ రెడ్డి అవుటర్ రింగు రోడ్డు.. ఎయిర్పోర్ట్.. ఐటీ, ఫార్మాలను ప్రోత్సహించారు. ప్రతి ఒక్కరూ వాటిని కొనసాగించారు. కేసీఆర్, కేటీఆర్ ఎంతో కొంత చేస్తే వాటిని కొనసాగించడానికి నాకు ఇబ్బంది లేదు. మాకు రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు.. డెవలప్మెంట్లో విభేదాలు లేవు. మూసీ పునరుజ్జీవనం అనేది తెలంగాణకు జీవనరేఖ. మూసీ, ఈసా, గోదావరి, కృష్ణాను అనుసంధానించే వ్యవస్థ.. మేం ప్రపంచంతో పోటీ పడుతున్నాం.. ఇప్పటికే 11 నెలలు పూర్తయ్యాయి.. మరో తొమ్మిది సంవత్సరాల్లో అన్ని పూర్తి చేస్తాం.. రాష్ట్రంలో 1994 నుంచి 2004 వరకు.. టీడీపీ 2004 నుంచి 2014 వరకు వైఎస్సార్ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వం అంతా రెండుసార్లు వచ్చారు.. మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. వాటన్నింటిని పూర్తి చేస్తాం

## బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజీ కే..



ప్రజా గొంతుక డెస్క్ బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజీలోఉంటుందని సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అన్నారు. "బుల్డోజర్ న్యాయం" కేసులో సుప్రీంకోర్టు తీర్పును ఆయన స్వాగతించారు. బుల్డోజర్ జస్టిస్కి కేరాఫ్ గా ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విరుచుకుపడ్డారు. నవంబర్ 20న ఉప ఎన్నికలు జరగనున్న ఉత్తర్ ప్రదేశ్లోని 9 నియోజకవర్గాల్లోని సిసామావు నుంచి ఆయన ప్రసంగించారు." సుప్రీంకోర్టు ఏం చెప్పిందో మీకు తెలిసి ఉండాలి. ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న బుల్డోజర్ న్యాయానికి వ్యతిరేకంగా వ్యాఖ్యానించింది. ఈ తీర్పు ఇచ్చినందుకు సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు" అని అఖిలేష్ అన్నారు. ఇళ్లను కూల్చే వ్యక్తుల నుంచి ఏమి ఆశించాలి..? కనీసం వారి బుల్డోజర్ గ్యారేజీలో ఉంటుంది, పేదల ఇళ్లు ధ్వంసం చేయబడవు అని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు తన తీర్పులో వెల్లడించిన కీలక వ్యాఖ్యాలను అఖిలేష్ యాదవ్ ప్రస్తావించారు. "ప్రతి ఒక్కరూ ఇంటి కోసం కలలు కంటారు, ఒక వ్యక్తి ఇంటిని కట్టుకోవాలని కలలు కంటాడు" అని ఆయన అన్నారు.



ప్రభుత్వంపై ఇంతకంటే బలమైన విమర్శలు ఉండవని చెప్పారు.అయితే, బుల్డోజర్ బాబాగా పేరు సంపాదించిన యోగి ఆదిత్యనాథ్ ఏఎస్ఐ పాడ్కాస్ట్లో స్పందించారు. ల్యాండ్ మాఫియాపై ప్రభుత్వం పోరాడుతోందని, ఏ అమాయకులపై చర్యలు తీసుకోలేదని చెప్పారు.అయితే, బుల్డోజర్ బాబాగా పేరు సంపాదించిన యోగి ఆదిత్యనాథ్ ఏఎస్ఐ పాడ్కాస్ట్లో స్పందించారు. ల్యాండ్ మాఫియాపై ప్రభుత్వం పోరాడుతోందని, ఏ అమాయకులపై చర్యలు తీసుకోలేదని చెప్పారు. ఎవరైనా ప్రభుత్వ ఆస్తుల్ని కబ్జా చేస్తే వారికి హారతి ఇస్తామా..? అని ప్రశ్నించారు.బుల్డోజర్ న్యాయంపై సుప్రీంకోర్టు ఈ రోజు కీలక వైఖరిని తీసుకుంది. కూల్చివేతలు నిర్వహించడానికి మార్గదర్శకాలను నిర్దేశించింది. నేరాలకు పాల్పడిన వ్యక్తులపై బుల్డోజన్ న్యాయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్తో కూడిన ధర్మాసనం విచారించింది. ఉద్యోగులు, న్యాయమూర్తుల్ని భర్తీ చేయలేరని కోర్టు తన తీర్పులో పేర్కొంది. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వ్యవమరిచే ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనం ఉండాలని కోర్టు పేర్కొంది."సహజ న్యాయం యొక్క ప్రాథమిక సూత్రాలను అనుసరించడంలో అధికారులు విఫలమైనప్పుడు మరియు సరైన ప్రక్రియ యొక్క సూత్రాన్ని పాటించకుండా ప్రవర్తించినప్పుడు, బుల్డోజర్ భవనాన్ని కూల్చివేస్తున్న దృశ్యం, చట్టవిరుద్ధమైన వ్యవహారాలను గుర్తుచేస్తుంది" అని కోర్టు చెప్పింది.బుల్డోజర్ న్యాయంపై సుప్రీంకోర్టు ఈ రోజు కీలక వైఖరిని తీసుకుంది. కూల్చివేతలు నిర్వహించడానికి మార్గదర్శకాలను నిర్దేశించింది. నేరాలకు పాల్పడిన వ్యక్తులపై బుల్డోజన్ న్యాయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్తో కూడిన ధర్మాసనం విచారించింది. ఉద్యోగులు, న్యాయమూర్తుల్ని భర్తీ చేయలేరని కోర్టు తన తీర్పులో పేర్కొంది. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వ్యవమరిచే ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనం ఉండాలని కోర్టు పేర్కొంది.

## బతుకమ్మకుంటపై హైడ్రా

### కమిషనర్ సంచలన కామెంట్స్



ప్రజా గొంతుక డెస్క్ హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉందని రంగనాథ్ అన్నారు. హైడ్రా నోటీసులు అక్రమణదారులకు వెళ్తూనే ఉంటాయని వెల్లడించారు. ఉదయం అంబర్పేట్ లోని బతుకమ్మకుంటను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మకుంటపై రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.నగరంలోనిబతుకమ్మకుంటపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు నెలల్లో బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం తీసుకొస్తామని వెల్లడించారు. బుధవారం అంబర్ పేట్ బతుకమ్మకుంట చేరుకున్న హైడ్రా కమిషనర్.. ఆక్రమణలకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బతుకమ్మకుంట ప్రాంతంలో ఉన్న ఇండ్ల కూల్చివేతలు ఉండవని స్పష్టం చేశారు. కేవలం బతుకమ్మకుంటను పునరుద్ధరిస్తామని తెలిపారు. స్థానిక ప్రజల్లో కూల్చివేతలు ఉంటాయనే అపోహ ఉందని.. ఆ అపోహలు తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చినట్లు చెప్పారు.ప్రస్తుతం ఉన్న ఐదెకరాల విస్తీర్ణంలోనే పునరుద్ధణ చేస్తామన్నారు. బతుకమ్మకుంటలోకి వరద నీరు వచ్చే మార్గాలపై రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చిస్తామన్నారు. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికా ఉందన్నారు. హైడ్రా నోటీసులు అక్రమణదారులకు వెళ్తూనే ఉంటాయని వెల్లడించారు. నాగారంలో రోడ్డు కబ్జా చేసి కట్టిన నిర్మాణాలను ఈరోజు కూల్చేశామని తెలిపారు. ఐదు కాలనీలకు వెళ్ళే రోడ్డును ఆక్రమించారన్నారు. తమకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో సర్వే చేశామన్నారు. 15 ఏళ్లుగా కబ్జాలో ఉన్న నిర్మాణాలను తొలగించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్తో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులు బతుకమ్మకుంటను పరిశీలించారు.

## ఏపీ డిప్యూటీ స్పీకర్ గా రఘురామకృష్ణరాజు

ప్రజా గొంతుక డెస్క్ ఉండి టిడిపి ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు ఏపీ డిప్యూటీ స్పీకర్ గాఎన్నికయ్యారు. ఆయన పేరును సీఎం చంద్రబాబుమంగళవారం నాడు ఖరారు చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవికిబుధ, గురువారాల్లో నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఈ పదవికిరఘురామకృష్ణరాజు ఎన్నిక లాంఛనమే అని చెప్పాలి. అయితే,మంగళవారం జరిగిన ఎన్డీఏ లెజిస్లేటివ్ సమావేశంలో కూటమిప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి డిప్యూటీ స్పీకర్తోపాటు ఉభయ సభల్లో చీఫ్ విప్, విప్ల నియామకంపైప్రధానంగా చర్చ జరిపారు. దీంతో అసెంబ్లీ, మండలికి చీఫ్విప్ల నియామకాలు, డిప్యూటీ స్పీకర్ పేరును కూడా సర్కార్అందించింది. అసెంబ్లీలో 11 మంది టీడీపీ, ముగ్గురు జనసేన,ఒకరు బీజేపీ నుంచి చీఫ్ విప్లను నియమించింది. మండలిలోఇద్దరు టీడీపీ, ఒకరు జనసేన నుంచి విప్గా









ఎంపికయ్యారు.ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా ఎన్డీయే కూటమి తరపున నన్ను నామినేట్ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ తో పాటు బీజేపీకి ఈ సందర్భంగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు చెప్పుకొచ్చారు. కాగా, 2019 ఎన్నికల్లో ఆయన నరసాపురం లోక్సభ స్థానం నుంచి వైసీపీ తరపున గెలిచారు. తర్వాత కొద్ది రోజుల్లోనే వైసీపీ సర్కార్ పై తిరుగుబాటు చేశారు. అప్పటి సీఎం జగన్పై విమర్శలు గుప్పించారు.

# ఆర్థిక సాయం అందజేత

ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట) :






పాపన్నపేట మండలం చిత్రియలా గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బైరి మాణయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు.కాగా బుధవారం మెదక్ జిల్లా రేషన్ డీలర్ల యూనియన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్,పాపన్నపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చేతుల మీదుగా బైరి లలిత కు రూ.50.000 చెక్కును అందజేశారు.ఈసందర్భంగా మెదక్ జిల్లా,పాపన్నపేట మండల అధ్యక్షులు మాట్లాడారు.ఇక నుండి ప్రతి రేషన్ డీలర్ల కుటుంబాన్ని ఆదుకుంటామని,ఏ సమస్య వచ్చిన మేము ఖచ్చితంగా పరిష్కరిస్తామని వారు తెలిపారు.ఇందులో భాగంగా పాపన్నపేట మండల డీలర్ల ఉపాధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య,రాజ్ కుమార్,దశరథ్,ఏసు,శంకరయ్య,సిద్దయ్య తో పాటు పలు గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు టైం స్కూల్ విద్యార్థిని ఎంపిక




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: హాలియా:నవంబర్:13

ఈ నెల 16,17,18,తేదీలలో మెదక్ జిల్లాలో జరగబోయే యు-14 వాలీబాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జెట్టు కు టైం స్కూల్ లో 7 వ తరగతి చదువుతున్న రివెన్ అనే విద్యార్థినిఎంపిక కావటం జరిగింది. రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్గొండ జిల్లా కు పాఠశాలకి పేరు తీసుకురావాలి అని ఈ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్స్ నులక రవీందర్ రెడ్డి ,మంద నరేందర్ రెడ్డి ,కత్తి కోటిరెడ్డి ,పి.ఈ.టీ లు విద్యార్థినిని అభినందించడం జరిగింది

## బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 13:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,నర్సాపూర్ స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి సహకారంతో చండి గ్రామానికి చెందిన ఉదరి గణేష్ తండ్రి ఉదరి నర్సింలు కి మంజూరు అయినా 17వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన గ్రామ మాజీ సర్పంచ్ ఉమా అనిల్ ప్రసాద్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు సంజీవా చారి,వెంకట్ రెడ్డి,నర్సారెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆపద్బాంధవుడిగా సహకారలు అందిస్తున్న పబ్బ మహేష్ గుప్త.



రెండు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం.
శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 13:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో కుర్ర స్వామి, కొత్తపల్లి నర్సింలు ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శివంపేట మండల ఆపద్బాంధవుడు తాజా మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా రెండు కుటుంబాలకు 5,000 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింత స్వామి, గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్, బబ్బురి వెంకటేష్ బుర్ర పోచ గౌడ్, గుల్లేగారి రాములు, పిల్లి శ్రీనివాస్, గుర్రాల శంకర్ గుర్రాల బాలేష్ కుమ్మరి సురేష్ దప్పు వెంకటేష్ దాసరి భూమయ్య గుంద్రాతి భాష గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు అందించిన బండారి గంగాధర్.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 13:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన రాజీపేట లక్ష్మి నర్సమ్మ -రాములు ముదిరాజ్ దంపతుల కూతురు భవాని వివాహానికి పుస్తె మెట్టెలు బహూకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు ప్రజల క్షేమమే తన ధ్యేయంగా భావించే నాయకుడు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్. ఈ కార్యక్రమంలో ఈనాడు విలేకర్ వెంకటేష్,రాములు గణేష్, వధువు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు సాయి భాషా ఘనంగా సన్మానించిన పట్టణ యువత

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 13



ఈరోజు సంగారెడ్డి పట్టణం ఐబి లోని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సాయి భాష సంగారెడ్డి పట్టణ మరియు పిఎంకె యువసేన నాయకులు ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం సాయి భాష మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ బాధ్యతను ఇచ్చిన ఆర్ కృష్ణయ్య మరియు రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ధన్యవాదాలు తెలుపుకుంటూ విద్యార్థుల సమస్యలను అధికారులు మరియు నాయకుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని కానీ ఎడల పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలోని పిఎంకె యువసేన నాయకులు జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కలిసిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నూతన సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు కోరిన కార్పొరేటర్ ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 13

పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతి నగర్ బండ్లగూడ బాలాజీ నగర్ ఆల్విన్ కాలనీలలో రోడ్లు వర్షానికి దెబ్బతిని పూర్తిగా పాడయ్యాయని దీనివల్ల స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం అత్యంత అవసరం ఉందని అందుకొరకు 1కోటి 20లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు ఈ రోజు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీ ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి నిధుల మంజూరు కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగింది

## శుభకార్యాలలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 13:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు అంసాన్పల్లి భూపాల్ రెడ్డి కూతురు వైష్ణవి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్. మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య, హెడ్ కానిస్టేబుల్ ముదిరాజ్ ముద్దుబిడ్డ జనుముల నెల్లూరు, జనుముల గణేష్, కార్తీక్ రెడ్డి, బి.వెంకటేశం,బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, బండారి సాయి కిరణ్, గాండ్ల దాసు, భవిన్ రెడ్డి, పిల్లి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సమగ్ర.సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ నవంబర్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర.సర్వేలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండలో తన నివాసంలో కుటుంబ సభ్యుల వివరాలను తెలియజేశారు

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ నవంబర్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని వెంకటాపురం.మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో కుటుంబ సమేతంగా. స్వామివారిని దర్శించుకున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. కిరణ్ జ్యోతి కుంభం శ్రీరాంరెడ్డి కుంభం కీర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన



చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ నవంబర్:13

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఎర్పుల నరసింహ నర్మదల వివాహ వేడుక రామన్నపేట మండల కేంద్రము లోని శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ వివాహ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చిట్యాల మండల యువ నాయకులు ఏర్పుల గణేష్, చేకూరి నరేష్, బీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల యాదగిరి, వివిధ పార్టీల నాయకులు చేకూరి మల్లేష్, ఏర్పుల నరేష్, కురు విగ్నేష్, ఏర్పుల శ్రీనాథ్, కురు గణేష్, ఏర్పుల వెంకటేష్, చింతకింది వెంకటేష్, చేకూరి పరమేష్, నల్లవెల్లి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు

## అనుమతి లేకుండా ఇసుక రవాణా లారీ సీజ్ కేసు నమోదు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ పక్క సమాచారం మేరకు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు నెక్కొండలో టీఎస్ 03 యుబి 8577 నెంబర్ గల ఇసుక లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్ గజ్జి సందీప్ రెసిడెన్స ప్రతిపాక విలేజ్ శాయంపేట మండల్ , లారీ ఓనర్ హనుమకొండ గథ కొన్ని రోజుల నుండి ఇసుక వ్యాపారం చేస్తున్నారన్న సమాచారంతో బత్తిని సునీల్ పై కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

# ఎమ్మెల్యే చేతుల మీదగా వడ్ల కొనుగోలు కేంద్రం

## ప్రారంభోత్సవం మరియు చెరువులో చేపల పంపిణీ కార్యక్రమం

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



తలకొండపల్లి మండలం లోని రాంపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వ వడ్లకు కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలి కోరారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల గురించి చేపట్టిన చెరువులలో చేపల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఎమ్మార్వో డిఎఫ్ ఓ పూర్ణిమ గారు రాంపూర్ గ్రామం మాజీ సర్పంచ్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి గారు రాంపూర్ సింగల్ విండో డైరెక్టర్ ఎండి నయీముద్దీన్ గారు మరియు సింగల్ విండో డైరెక్టర్ బృందం రాంపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య గారు రాంపూర్ గ్రామ పెద్దలు కృష్ణా రెడ్డి గారు కాకి కృష్ణ గారు తిరుపతి రెడ్డి హరి మోహన్ రెడ్డి హరి మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు ముదిరాజ్ సంఘం నాయకులు రైతు సంఘాల నాయకులు రైతులు యువకులు ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాల్ డేటా ఆధారంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటు

ప్రజల పక్షాన నిలవడం తప్పా? – ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రైతుల పక్షాన నిలవడానికి ప్రజా ప్రతినిధులు ఉండకూడదా?ఇది ప్రజాస్వామ్యం? రాక్షస పాలనా?పార్టీల కార్యకర్తలు రైతుల కోసం పోరాడకూడదా?ఫార్మా కంపెనీల పేరుతో ప్రజల ఆస్తులను దోచుకోవడం అన్యాయం

ప్రజా గొంతుక /షాద్ నగర్





వికారాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఇటీవల కాల్ డేటా ఆధారంగా రైతులు, బీఆర్ఎస్ నాయకులు, మరియు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు కావడాన్ని తీవ్రంగా ఖండించారు. “ప్రజల కోసం నిలబడే ప్రతిపక్ష నాయకులను తట్టుకోలేక భయభ్రాంతులకు గురిచేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలి” అని ఆయన అన్నారు.ప్రభుత్వం ఫార్మాసిటీ ఏర్పాటులో భాగంగా రైతుల భూములను కోల్పించే ప్రమాదాన్ని రైతులు ముందుగానే గుర్తించి పోరాటం చేస్తున్నారని, అయితే ప్రభుత్వంలో స్పందన లోపిస్తున్నదని ఆయన విమర్శించారు. అభివృద్ధి పేరుతో రైతులను రోడ్డున పడేస్తే అది ప్రజా పాలన కాదు, రాక్షస పాలన అని దుయ్యబట్టారు.“ఇలా కక్షపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజల ఆకాంక్షలను దెబ్బతీయడం అన్యాయం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తోంది. ఈ విధానం కొనసాగితే ప్రజల తిరుగుబాటు రోజులు దూరంలో లేవు” అని హెచ్చరించారు.

# సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా తగు

## జాగ్రత్తలు తీసుకోవాలి.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)





బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై సంబంధిత నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు,ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారములు నింపే విధానాన్ని క్షుణ్ణంగా నోడల్ అధికారులకు కలెక్టర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే పై నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ఫారములను నింపే విధానాన్నిక్షుణ్ణంగా పరిశీలించాలి తప్పులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్ల దేనని, చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్ళాల్సిన బాధ్యత ఉందన్నారు.ఎన్యూమరేటర్లు సర్వేలో క్వాలిటీ తో పాటు క్వాంటీటి ని కూడా ఫోకస్ చేసుకుంటూ ఇంకా జరుగబోయే రోజులో కూడా ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలన్నారు.సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్ లలో ఎన్యూమరేటర్లు ద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని కొనుగోలు సమస్యలపై రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని నోడల్ అధికారులను,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సిపిఓ బద్రీనాథ్, డిపిఓ యాదయ్య, సంబంధిత ఇతర నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విరాళం బీఆర్ఎస్

## రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 13



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి గ్రామ దేవాలయ కమిటీ అభివృద్ధికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి 100116 రూపాయల విరాళాన్ని అలాగే నల్లవల్లి గ్రామ పరిధిలోని పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి 10116 రూపాయల విరాళాన్ని చెక్కుల రూపంగా అందజేశారు ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు ఆ అమ్మవారి కృపతో మండల ప్రజలు నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నాల శ్రీనివాస్ రెడ్డి చక్రపాణి వాసుదేవారెడ్డి సూర్యనారాయణ నల్తూరు యాదగిరి ఎల్లయ్య బిక్షపతి విష్ణువర్ధన్ ఆయా గ్రామాల దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ద్వందనీతితో స్వార్ద రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధికి ఆటంకం కలిగించ వద్దు

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్. మీడియా కోఆర్డినేటర్ పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 చిక్కిరి శ్రీకాంత్



ద్వందనీతితో స్వార్ద రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధికి ఆటంకం కలిగించ వద్దు అని మహేశ్వరం నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రములో విలేఖరులకు అందజేసిన పత్రిక ప్రకటనలో కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత స్వార్ద రాజకీయాలకోసం బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొట్టి అభివృద్ధికి ఆటంకం కలిగించి ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చూస్తున్నారని వారి ఆటలు ఇక కొన సాగవని పాండురంగా రెడ్డి అన్నారు. సబితా ఇంద్రారెడ్డి తను మంత్రిగా కొనసాగిన సమయంలో వేలాది ఎకరాల రైతుల మరియు ప్రభుత్వ భూములను రైతుల ప్రజల,అభీష్టానికి వ్యతిరేకంగా సేకరించి నేడు సంపిన సంతాప సభ పెట్టినట్లుగా సబితా ఇంద్రారెడ్డి సభలు పెట్టి రైతుల మెదల్లో విషాన్ని నింపడం ఎంతవరకు సమంజసమో గ్రహించాలని పాండురంగా రెడ్డి హితవు పలికారు. నేడు ప్రపంచ స్థాయిలో పోటి పడేలా ఫ్యూచర్ ఫోర్త్ సిటీ ని నిర్మించాలని తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మాణానికి పూనుకుంటే కుటిల బుద్ధితో నేడు అడ్డుకోవడానికి సబితా ఇంద్రారెడ్డి రైతులను రెచ్చ గొట్టడం ఎంతవరకు సమంజసమో రైతులు గ్రహించాలని పాండురంగా రెడ్డి కోరారు. ఒక నాడు మెడమీద తల వున్నోడు ఎవరైనా ఇక్కడ ముచ్చెర్ల పార్మసిటీ నిర్మిస్తారా అని నాడు పార్మసిటి లోని రైతులను రెచ్చగొట్టి అధికార పార్టీలో మంత్రి పదివి రావడం తోనే అదే రైతుల భూములని బలవంతగా సేకరించి అతి తక్కువ నష్ట పరిహారాన్ని ఇచ్చింది మీరు కాదా, సెజ్ ల పేరుతో వేలాది ఎకరాలు ప్రైవేటు సంస్థలకు దార దత్తం చేసింది మీరుకార, మాస్టర్ ప్లాన్ లో భాగంగా కొంగర నుండి రోడ్డు నిర్మాణం చేయలన్నది నిజం కాదా? సంవత్సరాలుగా నష్ట పరిహారం ఇవ్వకుండా అధికారం లో కొనసాగింది మీరు కారా అని పాండురంగా రెడ్డి ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో అవినీతి అరాచకం దోపిడీ చేస్తే నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ద్వారా అభివృద్ధి చేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి అభివృద్ధి నిర్మాణాలు చేస్తే,ఆ అభివృద్ధి సంక్షేమాలు మరిచిన బిఅర్ఎస్ అరాచకాలు చేస్తుంటే ముమ్మందు ప్రజల్లో బిఅర్ఎస్ పై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.ప్రజలను ప్రభుత్వం పై అపోహలను పెంచి రెచ్చగొట్టడం సమాజానికి మంచిది కాదని ఉద్ఘాటించారు.ధన్యవాదములుతోజితమ విదేయుడుకప్పాటి పాండురంగా రెడ్డి

# పారిశుద్ధ్య నిర్వహణలో ఆసత్వం

## ప్రదర్శించవద్దుపటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతు గొంతుక నవంబర్ 13





పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని భారతీ నగర్ రామచంద్రపురం పటాన్చెరు డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని ప్రతి కాలనీలో నిరంతరం చెత్త సేకరణ చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులు రాంకీ సంస్థ ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ల పరిధిలో చెత్త సేకరణకు వినియోగిస్తున్న వాహనాలు సరిగా పనిచేయడం లేదని తెలిపారు కాలనీలో రహదారులలో సేకరించిన చెత్తను తక్షణమే సంబంధిత వాహనాలలో తరలించాలని ఆదేశించారు ప్రతిరోజు ఉదయం నాలుగు గంటల నుండి పారిశుధ్య కార్మికుల విధులు ప్రారంభం కావాలని ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో సైతం చెత్త సేకరణ చేపట్టాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి ఉన్నత అధికారులతో పాటు పారిశుద్ధ్య విభాగం అధికారులు ప్రతి రోజు ఉదయం కాలనీలలో విధిగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు ఈ సమావేశంలో బల్దియ డిప్యూటీ కమిషనర్ సురేష్ ఏ ఎమ్ హెచ్ విజయ్ కుమార్ రాంకీ సంస్థ జోనల్ ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభించిన తెలంగాణ పర్యాటకశాఖ...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకిర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం :నవంబర్:13



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభించిన తెలంగాణ పర్యాటకశాఖ...120 కిలోమీటర్లు, 6 గంటల ప్రయాణంలో, నాగార్జున కొండ, నందికొండ, సలేశ్వరం నల్లమల అటవీ అందాల మధ్య సాగే అద్భుత ప్రయాణం...ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు నిన్న పర్యాటకశాఖ ప్రారంభించింది...ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జున సాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నిన్న నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ (లాంచ్ ) ప్రయాణాన్ని ప్రారంభించింది...

# విధులకు సెలవు పెట్టకుండా డుమ్మా కొట్టి శుభకార్యాలకు వెళ్లిన అధికారులు...

ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి:నల్లగొండ నవంబర్:13



గిరిజన అభివృద్ధి కార్యాలయ అధికారులు మొత్తం... హాస్టల్ వార్డెన్ కూతురు పెళ్లికి హాజరు...కార్యాలయంలో ఏ ఒక్క అధికారి కూడా లేకుండా కాలి కుర్చీలు దర్శనమిస్తున్నాయి...విధులకు సెలవు పెట్టకుండా డుమ్మా కొట్టి శుభకార్యాలకు వెళ్లిన అధికారులు...కార్యాలయానికి పనుల కోసం వచ్చిన ప్రజలు ఎదురుచూపులు....సమయం మధ్యాహ్నం 3 గంటలు అవుతున్న ఇంతవరకు విధులకు హాజరుకాని వైనం....ప్రతి రోజు ఇదే తంతు....వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల డిమాండ్.....

# వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో కార్మికుల వేతన జీవో అమలు చేయకపోవడం దారుణం

ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్: నవంబర్ 13(ప్రజా గొంతుక )



ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ రాజేంద్రనగర్ డివిజన్ జనరల్ మేనేజర్ సాయి లక్ష్మి వారికి కార్మికుల సమస్యలను వివరించడానికి వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మురుగు నీటిపారుదల మండలి (హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి) లో కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు జీ.ఓ. ఎం.ఎస్ నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని 2021లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో ఈ జీవో అమలు చేయకపోవడం పై జైపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.కార్మికులకు తగిన వేతనాలు అందకపోవడంతో పాటు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం అన్యాయం అని జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల జీవో అమలు ఆలస్యం కావడం దురదృష్టకరమని విమర్శిస్తూ, త్వరలో ఈ సమస్య పరిష్కారం కానట్లయితే రాజేంద్రనగర్ డివిజన్ వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, చెన్నకేశవులు గౌడ్, ప్రవీణ్ యాదవ్, రామకృష్ణ, రమల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు సీడ్స్ వారి శ్రీ అన్నపూర్ణ యన్ పి 7373 వరి పంట పై క్షేత్ర ప్రదర్శన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం:నవంబర్:13






నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలము పార్వతీపురం గ్రామానికి చెందిన ఓబినేని ఆంజనేయులు సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి శ్రీ అన్నపూర్ణ వరి పంట పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది నూజివీడు సీడ్స్ నేషనల్ సేల్స్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతు నూజివీడు సీడ్స్ గత 50 సంవత్సరాలకు పైగా రైతులకు నాణ్యమైన మరియు ఆధునిక పద్ధతిలో విత్తనాలు అందిస్తున్నారు, వైస్ ప్రసిడెంట్ సతీశ మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ విత్తనాలు వేయడం వలన ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయి అన్నారు. ఆర్ యం రాములు మాట్లాడుతు శ్రీ అన్నపూర్ణ ఎన్ పి 7373 రకం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు, చెను అడ్డం పడదు, బి ఎల్ బి తెగులును సమర్ధవంతంగా తట్టుకుంటుదన్నారు ప్రతీ కంకిలో అధిక గింజలు ఉండడంతో దిగుబడి కూడ అధికం గా వస్తుంది అన్నారు. వానాకాలం, యసంగి రెండు పంటలకు అనుకూలం, ఈ కార్యక్రమానికి వచ్చిన డిస్ట్రిబ్యూటర్ కోటేశ్వర రావు మాట్లాడుతు గత 30 సంవత్సరాలుగా నూజివీడు కంపనీ విత్తనాలు అమ్ముతున్నము తీసుకెళ్లిన ప్రతీ రైతు సంతోషంగా వుందన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ వంక బ్రహ్మన్న , బొల్లం రవి(మాజీ ఎంపీపీ జయమ్మ) హాజరైనారు ఈ క్షేత్ర ప్రదర్శనకు వచ్చిన స్థానిక డీలర్స్ శ్రీ అన్నపూర్ణ వరి క్షేత్రం ను చూసి రైతులకు మేలైన రకాలు అందిస్తున్నందుకు కంపనీ యాజమాన్యానికి ధన్యవాదములు అన్నారు,వివిధ గ్రామాలనుండి వచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేసిన్నారు అలాగే ఈ కార్యక్రమానికి కంపనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారులపైదాడిలోబిఆర్ఎస్‌హస్తం:కెఎల్ఆర్

అధికారాన్ని కోల్పోయినా... ఇంకా సిగ్గు రాలేదు.బీజేపీ ం బీఆర్ఎస్ ఒక్కటే

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 చిక్కిరి శ్రీకాంత్



వికారాబాద్ కలెక్టర్ సహా ఇతర అధికారులపై దాడిలో బీఆర్ఎస్ నేతల హస్తం ఉందని ఆరోపించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయమన్న భ్రమలో మతిభ్రమించి అధికారులు, కాంగ్రెస్ నాయకులపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు.మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి బిఆర్ఎస్ మరియు బిజెపి అరాచాకలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు కె ఎల్ ఆర్ .రాజరిక పాలన, దొరల గడీల పాలనను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బద్దలు కొట్టామన్నారు లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు కెఎల్ఆర్.కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి నిందితుడు 42 సార్లు ఫోన్ చేసినట్లు అధికారులు గుర్తించారు. కాల్ డేటా ఆధారంగా నిందితులను అరెస్టు చేస్తున్నట్లు కె ఎల్ ఆర్ తెలిపారు. సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ఈ రేస్ స్కామ్ నుంచి తప్పించుకునేందుకే మాజీమంత్రి కేటీఆర్ ఢిల్లీలో తిరుగుతున్నారని... బీఆర్ఎస్ ంబీజేపీ చీకటి ఒప్పందాలు ఇప్పుడు వెలుగు చూస్తున్నాయని కేఎల్ఆర్ విమర్శించారు.

# ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలు రెచ్చగొట్టడం

## కేటీఆర్-హరీష్ రావుకు చెల్లింది:-ఏ రాజేందర్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 చిక్కిరి శ్రీకాంత్



ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలు రెచ్చగొట్టడం కేటీఆర్-హరీష్ రావుకు చెల్లిందని మహేశ్వరం మండల సీనియర్ నాయకులు అమీర్పేట గ్రామ శాఖ అధ్యక్షులు ఏ.రాజేందర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో పత్రిక సమావేశం లో పట్టణంలో రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం లో కొడంగల్ లోని ఇతర నియోజకవర్గాలకు దీటుగా అభివృద్ధి చేయాలన్న తలంపుతో పరిశ్రమలు ఏర్పాటు చేసి సానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో కాలుష్య రహిత ఫార్మాసిటీని ఏర్పాటు కోసం రైతుల అభిప్రాయ స్వీకరణకు వెళ్లిన అధికారులపై జరిగిన దాడికి సమర్థించేలా టిఆర్ఎస్ అగ్ర నాయకులు కేటీఆర్-హరీష్ రావులు కొడంగల్ రైతుల పచ్చడి పొలాల నుండి వెళ్లగొడుతున్నారంటూ ఆరోపణ చేయడం సిగ్గుచేటు అని రాజేందర్ అన్నారు.పది సంవత్సరాలు అధికారంలో అనుభవించి వాళ్ళ పదవులు వాళ్ల యొక్క ఉద్యోగాలు పోయినంత మాత్రాన వాళ్ల యొక్క రాజకీయ స్వలాభం కోసం ప్రజల మధ్యలో చిచ్చు పెడతా ఉన్నారు జాగ్రత్త ఖబడ్దార్ ఇక మీకు రాజకీయ సమాధి ప్రారంభమైనట్టే అని హెచ్చరించారు.

# నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ పేరుతో రైతులను మోసం చేసింది - శ్రీరాములు అందెల

నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫోర్త్ సిటీ పేరుతో రైతులను మోసం చేస్తుంది - శ్రీరాములు అందెల

సబితా ఇంద్రారెడ్డి జిల్లా మంత్రిగా ఉన్నప్పుడు ఫార్మాసిటీ రైతుల పక్షాన ఎందుకు మాట్లాడలేదు - శ్రీరాములు అందెల

ఫోర్త్ సిటీ భూ బాధితులకు న్యాయపరమైన నష్టపరిహారం ఇవ్వాలి - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 చిక్కిరి శ్రీకాంత్




మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఫోర్త్ సిటీ ఏర్పాటలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు. అలాగే అగర్మియ గూడ, లేమూరు, తిమ్మాపూర్, రాచులూరు ఈ నాలుగు గ్రామాల రైతుల దగ్గర నుండి ఫోర్త్ సిటీ వరకు 300 ఫీట్ల రోడ్డు కోసం భూములను ప్రభుత్వం తీసుకుంటుందని దాని విలువ ఎకరాకు 5 నుండి 6 కోట్ల వరకు పలుకుతుందని కానీ ప్రభుత్వం మాత్రం 19 లక్షలు చెల్లిస్తామని అంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అడిగిన విధంగా పరిహారం చెల్లించాకే తదుపరి పనులు చేపట్టాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి జిల్లా మంత్రిగా ఉన్నప్పుడు ఫార్మాసిటీ భూ బాధితులకు ఎందుకు అండగా నిలపడలేదని ఇప్పుడు తన రాజకీయ మనుగడ కోసం మొసలి కన్నీరు కాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ పేరుతో నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల దగ్గర నుండి సేకరించినటువంటి 15 వేల ఎకరాలలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయబోతుందని రైతులకు మరియు నియోజకవర్గ ప్రజలకు స్పష్టం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.

# కోళ్లపడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోమెడికల్ క్యాంప్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 చిక్కిరి శ్రీకాంత్




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ హైస్కూల్లో పెంచల్ రెడ్డి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్-జూబ్లీ హిల్స్,పుష్పగిరి విట్రియో రెటీనా ఇన్స్టిట్యూట్ మరియుమా ఈ.ఎన్.టి హాస్పిటల్స్ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-కోళ్లపడకల్ విద్యార్థిని-విద్యార్థులకు మరియు టీచర్స్ కి కంటి, చెవి ముక్కు గొంతు సంబంధించిన పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు మరియు కళ్ళజోడు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి,నందిగామ నరసింహ,పైలాన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖకి వరంగల్ ప్రజల విజ్ఞప్తి




ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి :ఎంతో అద్భుతంగా వరంగల్ ఎయిర్ పోర్ట్ ను తీర్చిదిద్దుతున్న మీరు, రహదారుల గురించి జర పట్టించుకోవాలని మా వరంగల్ నగర ప్రజల విజ్ఞప్తి. ఎందుకంటే దేశ విదేశాల నుండి ఎందరు ఇక్కడికి వస్తారు కాబట్టి, వరంగల్ అనగానే చాలా అద్భుతంగా ఊహించుకుంటారు. ఆ ఊహలకు అనుగుణంగా రహదారుల విస్తరణ చేపట్టి అందంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాం. వరంగల్ ఎంజీఎం నుండి పంతిని వరకు 200 ఫీట్ల రోడ్డు విస్తరణ చేయాలని, అలాగే ఎంజీఎం నుండి గొర్రెకుంట వరకు, ఇంకా వరంగల్ పోచమ్మ మైదానం నుండి బస్టాండ్ వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ చేపట్టాలని, ఇది మీ పీరియడులోనే పూర్తి చేస్తే రాబోవు తరాలు గుర్తుపెట్టుకుంటారని వేడుకుంటున్నాం. మన పక్కనే ఉన్న హనంకొండ జిల్లా అంగరంగ వైభవంగా తయారవుతుంటే, మన వరంగల్ జిల్లా మాత్రం ఇంకా పాతబస్తీ లాగా కనిపిస్తూ డెవలప్మెంట్ లేకుండా ఉండిపోయింది. పేరుకు వరంగల్ జిల్లా కానీ పాలన మొత్తం హనుమకొండ జిల్లాలోని ఈ విషయాన్ని మీరు గుర్తించి హనుమకొండ లో ఉన్న వరంగల్ కార్యాలయాలను వరంగల్ నగరానికి తీసుకువస్తారని ఆశిస్తున్నాం. అలాగే రంగంపేట రెవెన్యూ డివిజన్ ను వరంగల్ జిల్లాలో కలుపుతూ, వరంగల్ ములుగురోడ్డు వరకు వరంగల్ జిల్లాగా కొనసాగించాలని వరంగల్ ప్రజల చిరకాల వాంఛ ఈ కార్యక్రమంలో కలకోట్ల యాకూబ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతులనుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం.

## మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి.



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి) మెదక్ రూరల్:మంగళవారం మెదక్ మండలంలో మాచవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో రమాదేవి పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డిఓ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు,. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు.రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబందిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత హరీష్ రావును కలిసిన పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



దేశిడి సురేందర్ రెడ్డి–శ్రీలత దంపతుల కుమారుడు భరత సింహారెడ్డి– మనీషా ల వివాహ మహోత్సవం బుధవారం హైదరాబాదు తుర్కయంజాల్ లోని పరిణయ కన్వెన్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి కలిసి గుర్రంపోడు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలను కార్యాచరణ గురించి వివరించి గుర్రంపోడు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# నందు ఫోమ్ వాటర్ వాషింగ్ సెంటర్ ప్రారంభం




ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా (కేపీ)
ప్రజా గొంతుక /షాద్ నగర్

షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో నూతనంగా నందు ఫోమ్ వాటర్ వాషింగ్ సెంటర్ ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా (కేపీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు కేపీ స్వయంకృషితో అభివృద్ధి చెందాలని ప్రేరణను ఇచ్చారు. ఫోమ్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ యజమాని ఆనంద్ గౌడ్ కు పలువురు గీత బృందం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం, సంజీవ రెడ్డి, గండి మహేష్, ప్రతాప్ రెడ్డి, సందీప్, చైతన్య రెడ్డి, సతీష్ రెడ్డి, మోహన్ చారి, రమేష్ గౌడ్, కమలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వేలో పాల్గొన్న నాగార్జున సాగర్ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నాగార్జున సాగర్ నియోజక వర్గం:నవంబర్:13

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం రాజన్నగూడెం గ్రామంలో కులగనన సర్వేలో పాల్గొన్న నాగార్జున సాగర్ ఎమ్మెల్యే  కుందూరు జయవీర్ రెడ్డి  నిడమనూర్ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం  మరియు కాంగ్రెస్ మండలనాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# తెలంగాణలో నన్ను ఆపే మగాడు ఇంకా పుట్టలేదు

మహిళ అఘోరి సంచలన వ్యాఖ్యలు
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణలోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీకి చేరుకున్న మహిళా అఘోరి, ఇటీవల ధ్వంసమైన నవగ్రహ విగ్రహాలను సందర్శించడంతో పాటు, హిందూ ధర్మ పరిరక్షణ కోసం తాను చేస్తున్న పోరాటం గురించి పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. జనాలు ఆమెను చూడడానికి పెద్ద సంఖ్యలో చేరడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అఘోరి మాట్లాడుతూ, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో తనను అడ్డుకోవడం సరికాదని, సనాతన ధర్మాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని స్పష్టం చేసింది. అంతేకాకుండా, రాష్ట్రంలో మహిళలపై దాడులు జరిగితే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, హింసకు పాల్పడిన వారి మీద తాను తీవ్ర ప్రతీకారం తీర్చుకుంటానని హెచ్చరించారు. అలాగే, పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మం కోసం పోరాడుతున్నారని, అయితే ఆయన నుంచి ఎలాంటి సందేశం అందలేదని తెలిపారు. రాబోయే బెల్లంపల్లి లక్ష దీపాల మహోత్సవానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని, సనాతన ధర్మ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గోహత్యలు నివారించడానికి కూడా పోరాడాలనే ఉద్దేశంతో, ధర్మ పరిరక్షణ కోసం తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

# దాడులు చేయడం మంచిదేనా కేటీఆర్?'

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– పదేండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రమంత్రులను కలవడానికి చేతగాని కేటీఆర్ కేసుల మాఫీ కోసం కొత్త నాటకానికి తెరతీసిండు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ విమర్శించారు. బుధవారం ఆయన బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ క్రమంలో వికారాబాద్ కలెక్టర్ పై దాడి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనపై దాడి చేసింది బీఆర్ఎస్ కార్యకర్త సురేష్ అని అధికార యంత్రాంగం గుర్తించిందని అయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కలెక్టర్, అధికారులపై దాడులు చేయడం మంచిదేనా కేటీఆర్ అని బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రశ్నించారు. దాడులకు దిగిన వారికి మద్ధతిస్తామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం దారుణమన్నారు. లగచర్ల ఘటనకు సంబంధించి కేటీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం ఉందన్నారు. దాడి వెనుక ఎవరున్నా వదలబోమని బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ హెచ్చరించారు. ఎఫ్–1 రేసులో ఆర్‌బీఐ అనుమతి లేకుండా డబ్బులు చెల్లించారని, ఈ కేసులో కేటీఆర్ తప్పించుకోలేరని అయన తెలిపారు.

# శివయ్య రాజగోపుర నిర్మాణం... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆహ్వానం

ప్రజా గొంతుక /షాద్ నగర్



షాద్ నగర్ పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో రాజగోపుర నిర్మాణానికి పూజా కార్యక్రమాలు నవంబర్ 18వ తేదీ సోమవారం జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు గుప్తా, ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, అర్చకులు రవి శర్మ మరియు ఇతరులు ఎమ్మెల్యే శంకర్ ను పూజా కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. రాజగోపుర నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే  శంకర్ హామీ ఇచ్చారు. ఇలాంటి పవిత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు దేవాలయ కమిటీని అభినందించారు.

# ఈ నెల 14వ తేదీ నుండి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.

## జిల్లాగ్రంథాలయసంస్థఅధ్యక్షురాలు సుహాసిని రెడ్డి.



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయం, మెదక్  లో  57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీమతి చిలుముల సుహాసిని రెడ్డి బుధవారం  ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీన ఉదయం 11 గంటలకు బాలల దినోత్సవం దేశభక్తి గేయాలు పోటీ మరియు మ్యూజికల్ చైర్ పోటీ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. 15 వ తేదీ పాటల పోటీ నిర్వహణ ఉంటుందని,16 వ తేదీన పుస్తక ప్రదర్శన, వ్యాచారచన పోటీ , క్రీడల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, ఇంటర్నెట్ ఉపయోగం సంబంధిత కార్యక్రమాలు,  17వ తేదీ ఆదివారం చదరంగం పోటీ, 18వ తేదీన వకృత్వ పోటీ, నేటి సమాజంలో గ్రంధాలయాలు పాత్ర, మాదక ద్రవ్యాల నిర్మూలన చర్యలు, 19వ తేదీన మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు బాలికలకు రంగోలి పోటీలు,20వ తేదీ ముగింపు సమావేశం లో బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. వ్యాసరచన చిత్రలేఖనం పోటీలకు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని రంగోలి పోటీలకు పది మందికి మించకుండా ప్రతి పాఠశాల నుండి ఒక గ్రూపు మాత్రమే పాల్గొనాలని అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పేర్లను ఈనెల 14వ తేదీలోగా ఎస్ ఎస్ వంశీ కృష్ణ  కార్యదర్శి, గ్రంథాలయ అధికారికి పంపించాల్సిందిగా కోరారు, ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మను అడ్డుకోవడం దారుణం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి
ప్రజా గొంతుక /షాద్ నగర్



మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ వారిని మన్నెగూడలో పోలీసులు అడ్డుకోవడాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ, "అరుణమ్మ వారిని ప్రజలే ఎంపీగా ఎన్నుకున్నారు, ఆమెకు పార్లమెంట్‌లో ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని" అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి, "అదే నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సోదరుడు వెళ్ళినప్పుడు ఎలాంటి అడ్డంకులు లేకుండా, ఎంపీగా ఉన్న అరుణమ్మవారిని మాత్రమే అడ్డంకులు ఎందుకు?" అని ప్రశ్నించారు."అరుణమ్మ ను లక్షలాది మంది రైతులు, కార్యకర్తలు అండగా ఉన్నారు, ఆమెను అడ్డుకోవడం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా జాగ్రత్త పడాలనీ ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, అనేమోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం రాజ్ సుఖ్ నగర్ నగర్ లో  రోడ్డు కబ్జా, హైడ్రాక్ కూల్చివేత




ప్రజాగొంతుక న్యూస్ నవంబర్ 13, నాగారం. మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీకి సంబంధించిన రాజ్ సుఖ్ నగర్ లో  కొన్ని సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న 40 ఫీట్ రోడ్డు కబ్జా సమస్యలను నేడు హైడ్రా కమిషనర్ రంగరాజన్ ఆదేశాల మేరకు హైడ్రా ఏఈ సతీష్, కీసర పోలీస్ భారీ బందోబస్తు నడుమ 40 ఫీట్ రోడ్డు కబ్జాను హైడ్రా సిబ్బంది జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది. రాజ్ సుఖ్ నగర్ కాలనీవాసుల వివరాలు ప్రకారం కొన్ని సంవత్సరాల నుంచి గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాలనీ రోడ్డు కబ్జా గురించి మొరపెట్టుకున్న తమ సమస్యలను పట్టించుకోలేదని, దీనిపై స్థానిక కౌన్సిలర్ పంబాల సరిత రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ చొరవతో ఐదు కాలనీవాసులు హైడ్రాను సంప్రదించడంతో హైడ్రా మాకు న్యాయం చేకూర్చిందని కాలనివాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, హైడ్రా కమిషనర్ కి, ముఖ్యమంత్రికి, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని,. అలాగే నేడు మాకు అసలైన దిపావళి పండగ అంటూ ఆనందంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర పోలీస్ స్టేషన్ సిబ్బంది, హైడ్రా సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ ఒకటో వార్డులో డ్రైనేజ్ పనులకు శ్రీకారం



**కౌన్సిలర్ పంబాల సరిత రమేష్ చేతులమీదుగా భూమి పూజ**

ప్రజాగొంతుక న్యూస్ నవంబర్ 13, నాగారం.మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ, ఒకటో వార్డు రాయల్ ఫోర్ హెూమ్స్ కల్చర్ అసోసియేషన్ కాలనీలో డ్రైనేజీ పనులకు శ్రీకారం. కౌన్సిలర్ పంబాల సరిత రమేష్ చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కమిటీ మెంబర్స్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కులగణనను వ్యతిరేకించే వారంతా ప్రజా ద్రోహులే...

## తీగల అనిత హరినాథ్ రెడ్డి అమీర్పేట్ గ్రామంలో కులగనన సర్వేను అందరూ చేసుకోవాలని తెలియజేశారు



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 చిక్కిరి శ్రీకాంత్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే పురస్కరించుకొని మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామం లో పరిసీలన చేయడం జరిగింది. కులగణన సర్వే ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, సర్వే సిబ్బందికి వారు అడిగిన ప్రతి ఒక్క సమాచారాన్ని తెలియజేసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వేకు అన్ని విధాలుగా సహకరించవలసిందిగా గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్ రెడ్డి మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య , అమీర్పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి , ఇందిరమ్మ కమిటీ కార్యదర్శి ఎర్ర చంద్రమోహన్ ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎరుకల రాజు గౌడ్ ,అమీర్పేట్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,హైతాబాద్ ప్రవీణ్ కుమార్ అంగన్వాడి టీచర్లు, మరియు.స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు

# అయ్యప్ప మహా పడి పూజకు హాజరైన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 13పటాన్‌చెరు పట్టణం శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహెూత్సవంలో ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు మాలధారణ చేసి నియమ నిష్టలతో అయ్యప్ప స్వామిని కొలిచే క్రతువు ఎంతో గొప్ప కార్యక్రమమన్నారు శ్రీనగర్ కాలనీలోని సోమశేఖర్ గురుస్వామి ఇంట్లో ఈ ఉత్సవాన్ని నిర్వహించారుపటాన్‌చెరు పట్టణంతో పాటు లింగంపల్లిలో జరిగిన రెండు వివాహ శుభకార్యాలకు ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరయ్యారు

# కార్పొరేట్ డబల్యూపిఎస్ జిఏ ఆధ్వర్యంలో ఏరియా లెవెల్ హాకీ మరియు క్యారమ్స్ పోటీలు



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) నవంబర్ 13/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,సింగరేణి కాలరీస్ సింగరేణి వర్క్స్ పీపుల్ అండ్ గేమ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024, నవంబర్ 13 బుధవారం ఉదయం 11.00 గంటలకు కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఏరియా హాకీ మరియు క్యారమ్స్ పోటీలను ముఖ్య అతిథిగా సీనియర్ పిఓ %డ% స్పోర్ట్స్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు మాట్లాడుతూ.. కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు కంపెనీ లెవెల్ లోనే కాకుండా కోల్ ఇండియా లెవెల్ కూడా పతకాలు సాదించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం హాకీ మరియు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. హాకీ పోటీలలో కార్పొరేట్ టీమ్ పై కొత్తగూడెం ఏరియా టీమ్ 3-2 గోల్ తేడాతో విజేతగా నిలిచినది. హాకీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 19 మరియు 20 వ వ తారీఖు న మణుగూరు లో జరిగే కంపనీ లెవెల్ హాకీ పోటీలకు మరియు క్యారమ్స్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను 26 మరియు 27 తేదీలలో భూపాలపల్లి లో జరిగే కంపెనీ లెవెల్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ %డ% స్పోర్ట్స్ ఆఫీసర్ టి. శ్రీనివాస రావు తో పాటు గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పీతాంబర రావు, సిఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ ఏ.హరిప్రసాద్, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కొ-ఆర్డినటర్ ఏ.వి.రమేష్ మరియు హాకీ మరియు క్యారమ్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం చేసిన నవీన్ గుప్తా.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 13:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన నారాయణ గారి లక్ష్మి మనమరాలైన అర్చన వివాహం సందర్భంగా 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, వజ్జ శ్రీను,ఇసుగారి శ్రీను, సరిగారి నారాయణ, లాస్కరి ఆంజనేయులు, వర్రె మల్లేష్, షేక్ అలీ,కార్తీక్ మరియు పిఎన్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శిగా అనిల్ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )నవంబర్ 13/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( లక్ష్మీదేవి పల్లి) నియోజకవర్గం ఏజెన్సీ పరిరక్షణ కమిటీ లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శి గా ఎదురుగడ్డ గ్రామ నివాసి అయిన బాధవాత్ అనిల్ కుమార్ ను ప్రకటిస్తూ ఆ సంస్థ వ్యవస్థాపక మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్ ఆదేశానుసారం ఏజెన్సీ పరిరక్షణ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోత్ అశోక్ బాబు నాయక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తమ కమిటీ లోకి భాదవత్ అనిల్ కుమార్ రావడం గొప్ప విషయమని గిరిజన ప్రాంత ప్రజలకు దగ్గరై నందుకు కమిటీలో పూర్తిస్థాయిలో పనిచేసేందుకు లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శిగా బాధ్యతలు తీసుకోవడం చాలా గౌరవంగా ఉందన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా అమాయక గిరిజనులు నివసిస్తున్న అటువంటి ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అనేక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఏజెన్సీలో ఉన్నటువంటి గిరిజన యొక్క హక్కులు కాలరాస్తూ అటువంటి విషయంపై జిల్లాలో ఏజెన్సీ చట్టాన్ని పకడ్బందీగా అమలు అయ్యేలా దశలవారీగా కార్యక్రమాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడుగా ఎన్నికైనటువంటి భాదవత్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి అమాయక ప్రజల యొక్క సమస్యలపై వెంటనే స్పందిస్తూ రాజీ లేని కార్యక్రమాల ద్వారా వాటిని పరిష్కరిస్తూ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితునై ఇకపై లక్ష్మీదేవి పల్లి మండల ప్రాంత ప్రజలకు పూర్తిగా సమయమిస్తూ వారి యొక్క కష్టాల్లో ముందుంటూ వారి జీవితంలో వెలుగు నింపేందుకు అమాయక గిరిజన ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని ఆలోచనతో తనపై నమ్మకం ఉంచి మండల కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చినటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అశోక్ బాబు నాయక్ కీ అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ నాయక్ కి,జిల్లా కన్వీనర్ వేణుగోపాల్ కి, మురళికృష్ణ గారికి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్ గారికి జిల్లా కమిటీ సభ్యులు అందరికీ తన నియమకానికి సహకరించినటువంటి కమిటీ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండలంలో ఏజెన్సీ సమస్యలపై పూర్తిస్థాయిలో కమిటీలు నిర్మాణం చేసుకొని, మేధావులను కలుపుకొని ఏజెన్సీ హక్కులపై, అదేవిధంగా ఏజెన్సీ ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ ఏజెన్సీ చట్టాలను పరీక్షించేందుకు నిరంతరం కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి నాపై ఇంత మంచి బాధ్యత కల్పించినందుకు సభ్యులు గర్వపడేలా నీ స్వార్థంగా పని చేస్తానని ఏజెన్సీ పరిరక్షణ కమిటీని మండలంలో ఉన్నటువంటి మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ చట్టాలను పరీక్షించేందుకు నీ స్వార్థం గా కృషి చేస్తానని తెలిపారు....

# వ్యవసాయ మార్కెట్ నూతన చైర్పర్సన్ వైస్ చైర్మన్ కి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

బుధవారం రోజు జమ్మికుంట నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ని. వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ని ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# సురమాంబ -కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ, బోనాల మహెూత్సవానికి సర్వం సిద్ధం

## గౌడ్,సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్‌యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సుర మాంబ - కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ, బోనాల మహెూత్సవానికి సర్వం సిద్ధం చేసినట్లు వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్, తెలిపారు. బుధవారం దేవస్థానం ఆవరణలో 8 గంటలకు మామిడి తోరణం, దేవతామూర్తుల అలంకరణ, గణపతి పూజా కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రొచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.14వ తేదీన ఉదయం 8 గంటలకు గౌడ కులస్తుల ఇండ్ల నుండి జల బిందెలు, శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి వద్దకు తీసుకురావడం జరుగుతుందని, ఉదయం 9:30 నిమిషాలకు హెూమం కార్యక్రమం,11 గంటలకు పంచామృతాలతో స్వామివారికి జలాభిషేకం వస్త్రాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం 1:30 నిమిషములకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం 2:30 నిమిషములకు మోకు, ముస్తాదులకు పూజా కార్యక్రమం, సాయంత్రం 5:30 నిమిషములకు అష్టదిగ్బంధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



# మంత్రిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి :పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని రామ్ నగర్ లోని వారి నివాసంలో కలిశారు. నవంబర్ 15న కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని పాలకుర్తి సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవ వేడుకలకు రావాలని మంత్రి సురేఖను కోరారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాల పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రి సురేఖతో చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు.

# మానవత్వం చాటిన చిన్ననాటి స్నేహితులు



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) నవంబర్ 13/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా కొత్తగా నియమితమైన జిఎం సెక్యూరిటీ లక్ష్మీనారాయణ 2024 నవంబర్ 13 బుధవారం జిఎం ఆఫీస్ ను సందర్శించడం జరిగింది. తదనంతరం ఏరియా జిఎం సాలెం రాజు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించడం జరిగింది.

ప్రైవేట్ సెక్యూరిటీ గర్డ్ వారి మూడు రోజుల పాపకి అనారోగ్య రీత్యా బాగోలేదు. ఆర్థికంగా వారికి సహాయం ఎస్ అండ్ పిసి సింగరేణి గార్డ్స్, ప్రైవేట్ గార్డ్స్, సింగరేణి బాయ్స్, ఏటిఎం ఎఫ్ అండ్ ఏ సహకారంతో 43000/- రూపాయలు ఏరియా జిఎం మరియు జిఎం సెక్యూరిటీ, ఎస్ ఓ టు జి ఎం , పర్సనల్ డిపార్ట్మెంట్, ఎస్టేట్ డిపార్ట్మెంట్, జిమ్ ఆఫీస్ ఆల్ హెచ్వోడీస్ మరియు ఎస్ ఎస్ పి సి డిపార్ట్మెంట్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ , జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య , జూనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి , సీనియర్ గార్డ్స్ అయినటువంటి ఆర్కే త్రిపాటి, ఆర్ హనూక్ రాజ్ , సీతారాం , జనార్ధన్ , వాసిరెడ్డి సురేష్ , ప్రైవేట్ సూపర్వైజర్లైనటువంటి సుంకరి శ్రీనివాస్, నూకరాజు, ఈశ్వర్గార్డ్స్ మురళి, విజయరాజు, వీరి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# వివాహానికి ఆర్థిక సహాయం.



**అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.**

**శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 14:**

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన మియ్యడి రాధా రాములు దంపతుల కుమారుడైన మియ్యడి యాదగిరి వివాహం సందర్భంగా తన సొంత నిధుల నుండి రూపాయలు 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, వజ్జ శ్రీను, వర్రే మల్లేష్,ఇసుగారి శ్రీను, లస్కరి ఆంజనేయులు,సరిగారి నారాయణ, షేక్ అలీ, సద్దాం, సల్మాన్ మరియు పివిజ్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# శిథిలమవుతున్న చారిత్రక ఆనవాళ్లు

### ఆదరణకు నోచుకొని దేవాలయాలు

### కాలగర్భంలోకి కోళ్లపడకల్ శివాలయం

### అభివృద్ధికి నోచుకొని కోళ్లపడకల్ శ్రీ లక్ష్మి చెన్నకేశ్వరస్వామి ఆలయం



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 చిక్కిరి శ్రీకాంత్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామంలో దేవాలయాలు నిరాదరణకు గురవుతున్నాయి.ఆలనాపాలన కరువై శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.స్వరాష్ట్రంలో సైతం దేవాలయాల అ భివృద్ధికి నిధుల కేటాయింపులు లేకపోవటంతో ఆలయాలు వెనుకబాటుకు గురవుతున్నాయి.భక్తుల కొర్కెలు తీర్చే దేవతలకు మొక్కులు చెల్లించుకునేందుకు ఆలయాలకు వెళ్తే అరకొర వసతులు దర్శనమిస్తున్నాయి.కోళ్లపడకల్ గ్రామంలోని ఎంతో చరిత్ర కలిగిన శ్రీలక్ష్మి చెన్నకేశ్వరస్వామి ఆలయం ఎంతో మహిమ గలిగిన దేవుడు అని పెద్దలు ఎప్పుడూ చెబుతూ ఉండేవారు.కొన్ని శతాబ్దం దశలో తురుష్కులు హిందూ ఆలయాలను ధ్వంసం చేసిన క్రమంలో ఇక్కడ ఆలయం దేవుడి విగ్రహాలను నగలను దోచుకెళ్లారు.అలా కొన్ని సంవత్సరాలు ఉండిపోయింది.2008-2009లో మళ్లీ గ్రామ ప్రజల సహకారంతో పునర్నిర్మాణం చేపట్టారు.అనంతరం నిత్యం పూజలు అందుకుంటున్న చెన్నకేశవస్వామి. కానీ ఆలయం పురాతనమైనది కావడంతో అస్తవ్యస్తంగా మారిపోయాయి.గ్రామానికి చెందిన భజన భక్తులు ప్రతి శుక్ర,శనివారం మరియు కార్తీక మాసంలో భజనకార్యక్రమం చేపడుతున్నారు.గుడి పక్కనే ఉన్న స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములు మాల వేసుకున్నప్పటి నుంచి శబరి యాత్ర మొదలయ్యే వరకు నిష్ఠతో దీక్ష పూజ కార్యక్రమాలు చేపడతారు ఆ కొద్ది రోజులు మాత్రం అక్కడ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం,దేవ భక్తి,ఆకర్షణ ఏమైనా లైటింగ్ తో ఉంటుంది.అనంత పాత పరిస్థితి ఏర్పడుతుంది.శ్రీలక్ష్మి చెన్నకేశ్వరస్వామి ఆలయం పక్కనే ఉన్న ఆంజనేయస్వామి ఇక్కడికి వచ్చిన ప్రజలందరూ ఆంజనేయస్వామి స్వామిని పూజించుకుంటారు. కానీ ఊరిని కాపాడే ఆంజనేయుడికి కనీసము ఎండకు వానకు నీడ లేకుండా ఉంది. ఊరి ప్రారంభంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడికి వెళ్లడానికి కనీసం దారి కూడా లేకుండా ఏర్పడింది, గుడి గుడిలో దేవుడు ఉన్నాడు కానీ కనీసం దీప-ధూప-నైవేద్యాలకు నోచుకోని హనుమంతుడు. దేవదాయశాఖ మరి గ్రామ ప్రజలు,గ్రామపంచాయతీ పట్టించుకోవలసిందిగా ఇక్కడి గ్రామ ప్రజల ఆవేదన.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు డిసెంబర్ 15 16 17 తేదీల్లో చౌటుప్పల పట్టణంలో జరగడం ఎంతో సంతోషం అని సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌటుప్పల మండల ప్రాంతంలో కందాల రంగారెడ్డి తిరందాసు గోపి రోద్ద అంజయ్య గార్ల స్ఫూర్తితో చౌటుప్పల్ మండలంలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించి పోరాడి సాధించుకున్న చరిత్ర చౌటుప్పలకు కలదని జిల్లాలోని చౌటుప్పలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించడం ఈ సభల సందర్భంగా డిసెంబర్ 15 రోజున గొప్ప బహిరంగ సభ నిర్వహించుకోవడం మాకు ఎంతో సంతోషమని అన్నారు.ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 14 తేదీ నాడు ఇంటికో ఎర్రజెండా ఎగరవేసి వేలాదిగా డిసెంబర్ 15 నాడు జరిగే బహిరంగ సభకు రావాలని 16 17 తేదీలలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసే ప్రతినిధులను స్వాగతం పలకాలని జిల్లా మహాసభలను జయప్రదం చేసేంతవరకు చౌటుప్పల మున్సిపాలిటీ ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా బండారు నరసింహ అవ్వారి రామేశ్వరి మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల దాసు ఆకుల ధర్మయ్య కమిటీ సభ్యులు బొడ్డు అంజిరెడ్డి దాడి సురేందర్ రెడ్డి తూర్పునూరి మల్లేశా కనకయ్య ఈదయ్య జంగయ్య రేష్మ భావనలపల్లి స్వామి పరిణి ధర్మారెడ్డి బాతరాజ్ దశరథ ఈ మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ డోర్ పోస్టర్లను చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సభ్యులు ఆవిష్కరించడం జరిగింది.

# బీరప్ప పూజలో మరియు అక్కమహంకాళి, పోచమ్మ

# నాగమయ్య దేవతల విగ్రహావిష్కరణ లో పాల్గొన్న మంత్రి



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి:దేశాయిపేటలోని బీరప్ప దేవాలయం నవీకరణ అనంతరం కురుమ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు పాల్గొన్నారు. దేవాలయానికి చేరుకున్న మంత్రి గారికి ప్రజలు డోలుతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి సురేఖ బీరప్ప, అక్క మహంకాళి, పోషమ్మ, నాగమయ్య దేవతల విగ్రహావిష్కరణ పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు మంత్రి సురేఖకు వేదాశీర్వచనం అందించారు. ఆలయ నిర్వాహకులు మంత్రి సురేఖను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఉత్పత్తి కులాల సంక్షేమం, ప్రగతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు. సబ్బండ వర్గాల వికాసమే ధ్యేయంగా కార్యాచరణను అమలుచేస్తున్నదని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కో పథకాన్ని అమలు చేస్తూ ప్రజలకు మేలు చేసే కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి సురేఖ అన్నారు. దేవాలయాల్లో కనీస సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ, అన్ని వర్గాల ప్రజలను ఆదరించేలా దేవాలయాలను %ణశీఎబఎవత్ఖ్అశీఅ% మంత్రి సురేఖ స్పష్టం చేశారు. కురుమ కులస్తుల కోరిక మేరకు దేశాయిపేటలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపడుతానని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# తన స్నేహితుడి కుటుంబానికి అండగా

# నిలిచిన పూర్వ విద్యార్థులు



ప్రజాగొంతుక,చౌడాపూర్: చౌడాపూర్ మండల కేంద్రానికి చెందిన పరిగి ప్రేమ్ కుమార్ చౌడాపూర్ గ్రామ పంచాయతీ లో పని చేస్తుండేవాడు.గత రెండు సంవత్సరాల క్రితం అతడు మరణించడం జరిగింది.ప్రేమ్ కుమార్ చనిపోవడం తో అతని భార్య మాదవిని గ్రామ పంచాయతీ వాళ్ళు అతడి స్థానంలో పనిలో పెట్టుకోవడం జరిగింది.ప్రేమ కుమార్ తో పాటు చదువుకున్న 10. వ తరగతి పూర్వ విద్యార్థులు 2007 బ్యాచ్ కి చెందిన క్లాసుమేట్స్ కొంత ఆర్థిక సహాయం ను అతని భార్య మాధవికి బుధవారం రోజున అందించడం జరిగింది.ఈ నగదు ను అందుబాటులో ఉన్న స్నేహితులు బి. వెంకటేష్,%ం%.మాసయ్య,%ని%.గోపాల్,%ఎ.ని% సజ్జు కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. రాజిరెడ్డి చేతుల మీదుగా మాదవికి (2007 బ్యాచ్ పరిగి ప్రేమ్ కుమార్ స్నేహితులు)నగదును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జి.సత్యయ్య,కె శంకరయ్య,అంజి,మొగులయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ముందు అందరు సమానమే



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కళాశాల చౌటుప్పల్ యందు సీనియర్ సివిల్ జడ్జ్ మహంతి వైష్ణవి బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలతో సమావేశం అయ్యారు .ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ వారి యొక్క హక్కులు చట్టాలు మరియు స్కీం 20- 24 గురించి విశదీకరించారు .చట్టం ముందు అందరు సమానమే దీనికి బాలికలు ఏమాత్రం మినహాయింపు కారని పేర్కొన్నారు. బాల బాలికలకు కోర్టు ఎల్లవేళల సహకారం అందిస్తుందని వెల్లడించారు. అంతేకాక 18 నిండిన పిల్లలకు కూడా చట్టాలు వర్తిస్తాయని వారి ఇంట్లో గాని చుట్టుపక్కల గాని ఏ సమస్య ఎదురైనా తమను సంప్రదిస్తే వారి సమస్యకు పరిష్కారం మార్గాన్ని సూచించగలమని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన వ్యాసరచన పోటీలలో పాల్గొని గెలిచిన విద్యార్థులకు జడ్జి బహుమతులను అందజేశారు. అలాగే ఆత్మవిశ్వాసంతో ప్రతి అడుగు వేస్తూ విజయాలను పొందాలని పిల్లల లో స్ఫూర్తిని నింపారు .ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్ మరియు వెలమోని శ్రీనివాస్ బాల్యం వెంకటాచలం జక్కర్తి శేఖర్ చామట్ల జంగయ్య సత్యనారాయణ తడక మోహన్ జిల్లా రమేష్ ఎండి ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పలు గృహ ప్రవేశం మరియు వివాహ వేడుకల్లో మంత్రి



వరంగల్, హన్మకొండ జిల్లాల్లో జరిగిన పలు వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు పాల్గొన్నారు. దేశాయిపేట, హంటర్ రోడ్ తో పాటు పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ, గృహ ప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొని, ఆహ్వానితులతో సరదాగా గడిపారు. నూతన దంపతులను ఆశీర్వదించి, వారికి నూతన వస్త్రాలను బహూకరించారు. నూతన గృహ ప్రవేశం చేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. తమ ఇంటికి అతిథిగా వచ్చిన మంత్రి సురేఖకు ఆహ్వానితులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అపురూప క్షణాలను కెమెరాల్లో బంధించారు. తమ సొంతింటి ఆడబిడ్డగా భావించి పట్టుబట్టలతో మంత్రి సురేఖను సత్కరించారు. కష్టసుఖాల్లో తమ వెంట నడిచే సురేఖమ్మ సదా తమ గుండెల్లో వుంటుందని వారు భావోద్వేగానికి లోనయ్యారు. తన పై ఎంతో అభిమానం, ఆప్యాయత, అనురాగాలను ప్రదర్శిస్తూ, తన వెంట నడిచే వ్యక్తులు దొరకడం తన పూర్వజన్మ సుకృతమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.

## అభివృద్ధి చేస్తామంటే అల్లరి మూకలతో దాడులా

## యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ వి.ఛత్రు నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- లగుచర్ల ఘటన దురదృష్టకరమని యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ వి.ఛత్రు నాయక్ అన్నారు. 50 సంవత్సరాలుగా గిరిజన తండాలు తోపాటు గ్రామాలు కూడా వెనకబడిన కొండగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం పరితపిస్తుంటే బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు అడ్డుపడుతున్నారని యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ వి.ఛత్రు నాయక్ ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధి కాకుండా ఆ పార్టీ నేతలంతా శాయశక్తులా పని చేస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది చిల్లర, మల్లర మూకలను రప్పించి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు కోల్పోతున్న రైతులు పరిహారం కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్ కి చెప్పుకోవాలని కోరారు.కేటీఆర్, హరీశ్ రావు, నరేందర్ రెడ్డిలు అమాయక యవతను మద్యానికి బానిసలుగా చేశారని, వారిని రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారని అయన మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మోసపూరిత మాటలు నమ్మి యువకులు మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. గొడవలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

# గ్యాస్ సేఫ్టీ పై అవగాహన



ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామంలోని శ్రీ అయ్యప్ప ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిభా పూలే పాఠశాలలో విద్యార్థినిలకు గ్యాస్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు.గ్యాస్ ఏవిధంగా వాడాలో,ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎలా జాగ్రత్త పడడం ప్రత్యక్షంగా చూపించడం జరిగింది.ఒకవేళ గ్యాస్ లీకేజ్ అవుతున్నట్లు తెలిస్తే వెంటనే గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయానికి గాని,టోల్ ఫ్రీ నెంబర్ 1906 కి గాని సమాచారం ఇవ్వాలన్నారు.గ్యాస్ ఇంధనం ఏ విధంగా పొదుపుగా వాడుకోవాలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్యాస్ ఆఫీస్ మేనేజర్ బాల్దే చంద్రమౌళి,మధు,కర్నాకర్,సంపత్,పాఠశాల ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నాయకుడిగా ఎదగాలంటే సామాజిక సేవ చేయాలి

పగటిపూట తాగుడుకు అలవాటైన వారిని డి అడిక్షన్ సెంటర్స్ కి తరలించాలి

ప్రజా గొంతుక న్యూస చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిల్లాపురం గ్రామంలో ఈ నెల 15వ న జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆహ్వానించిన నారాయణపురం మండల చిల్లాపురం గ్రామ నాయకులు.ఈ సందర్భంగా గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన తదితర అంశాలపై కొద్దిసేపు చర్చించారు. నాయకుడిగా ఎదగాలనుకునేవారు సమాజ సేవ చేయాలని సూచించారు. మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారా అనే విషయాలకు సంబంధించి నాయకులను అడిగి తెలుసుకున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు మద్యానికి బానిసైన వాళ్ళ లిస్ట్ రెడీ చేయాలని, అవసరమైతే వారిని డి అడిక్షన్ సెంటర్ కి తరలించాలన్నారు.ప్రజా సేవ చేయాలనుకునే వ్యక్తులు పలువురికి ఆదర్శంగా ఉండాలని అన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కామిడి శైలజ శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుడు కామిడి శ్రీధర్ రెడ్డి శ్రీవాణి వివాహానికి హాజరై నూతన దంపతులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిడిగొండ శ్రీనివాస్, రాజేష్ ఖన్నా ,జ్యోతి భాస్కర్, గాల్ రెడ్డి, ఎద్దు హరీష్, రాజేష్ బండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం సహాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగమ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్నరామచర్ల గ్రామంలో అనరోగ్యంతో మరణించిన రామగాళ్ళ సంతోష్ కుటుంబాని పరామర్శించి, మనో ధైర్యాన్ని నింపి వారి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఎండి ఖలీల్ బేగం అజాం సహాయంగా బియ్యం అందజేశారు .ఈ సందర్భంగా గందమల ఉప్పలయ్య, గాదెపాక లక్సయ్య, రామగాళ్ళ ఎల్లయ్య,యావల్ల బాలమల్లయ్య, గందమల దేవయ్య మరియు దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెళ్లికి పుస్తే మట్టెలు అందజేత





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బచన్నపేట్ మండలంలోని పడమటి కేశ్వాపర్ గ్రామానికి చెందిన రాగురొప్పుల పద్మ ఆనందంల కూతురు అశ్విని వివాహానికి పుస్తేమట్టేలు అందివ్వడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా బిడ్డ పెళ్లికి సహాయం చేయగలరని మాది చాలా నిరుపేదకుటుంబం అని ఫౌండేషన్ బృందానికి తెలపడంతో వాస్విక్ ఫౌండేషన్ యాజమన్యం నిడిగొండ నరేష్ కుమార్, నూకల భాస్కర్ రెడ్డి గారు వెంటనే స్పందించి ఈరోజు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, గణేష్ ద్వారా వారి నివాసానికి వెళ్లి అందివ్వడం జరిగింది. అడిగినవెంటనే పూస్తే మట్టెలు అందించినందుకు పెళ్ళికూతురు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తు ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గొట్టే చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత...



ప్రజా గొంతుక న్యూస్ నర్మెట// జనగామ జిల్లా నర్మెట మండలం, గుంటూరు పల్లి స్టేజి వద్ద ఒరిస్సా కు చెందిన వ్యక్తులను పట్టుకున్నట్టు ఎస్సై నైనాల నగేష్ అన్నారు. వివరాల్లోకి వెళితే ఒరిస్సా రాష్ట్రం కు చెందిన ప్రధాన్ అనే వ్యక్తి నుండి ఒరిస్సా కు చెందిన వసంత్ అనే వ్యక్తి 18 కిలోల ఎండు గంజాయి కొనుగోలు చేసి గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ లో అధిక ధరకు అమ్మడానికి ఈస్ట్ కోస్ట్ రైళ్లు ఎక్కి వస్తూ ఉండగా వరంగల్ రైల్వే పోలీసులు చెక్ చేస్తూ ఉండగా అక్కడినుండి పారిపోయి జనగామ రైల్వే స్టేషన్ లో దిగి ఆటో ఎక్కి నర్మెటకు చేరుకున్నాడు తిరిగి వెళ్లే క్రమంలో గుంటూరు పల్లి స్టేజి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో నర్మెట ఎస్సై తనిఖీ చేయగా రెండు బ్యాగులలో 18 కిలోల గంజాయి పట్టుబడినట్టు తెలిపారు నేరస్తుని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.